


బడ్జెట్‌లో కొత్త
ఆదాయపన్ను చట్టం?


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం...

తెలుగు దిన పత్రిక



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 340 ఆదివారం19 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## 65 లక్షల మందికి ఆస్తి హక్కు కార్డులు

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ**

**ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ జనవరి18(జర్నలిస్ట్ వార్త):
ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్,మిగతాది 2లో...

# 3,500 కోట్లతో ఎస్‌టీటీ డేటా సెంటర్

**శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం**

హైదరాబాద్, జనవరి18(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.



## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

**వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత**

**లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే**

**బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,జనవరి18(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.,మిగతాది 2లో...



## అధికారుల వేధింపులు తాళలేక..

## బ్యాంకులోనే రైతు ఆత్మహత్య

**కిస్తీ కట్టలేదని ఐసిఐసిఐ అధికారుల**

**దారుణం బ్యాంక్‌లోనే పురుగుల**

**మందు తాగి ఆత్మహత్య చేసుకున్న**

**రైతు దేవ్‌రావు ఆదిలాబాద్‌లో ఘటన**




## ఇది ప్రభుత్వం చేసిన హత్య

**రుణమాఫీ, రైతు భరోసా**

**అందకనే దేవ్‌రావు ఆత్మహత్య**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**ఆత్మహత్యలు వద్దంటూరైతన్నలకు విజ్ఞప్తి**



హైదరాబాద్:జనవరి18(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదుపూర్‌కు చెందిన జాదవ్ దేవరావు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి బలన్మరణానికి పాల్పడ్డాడంటే, రుణభారం ఎంత మానసిక వేదనకు గురిచేసిందో అర్థమవుతోందన్నారు. అన్నదాత నిండు జీవితం బలికావడానికి ప్రభు త్వం రుణమాఫీ పేరిట చేసిన మహా మోసంతో పా టు రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు.
,మిగతాది 2లో...

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ**

**మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం**




## సెమీ కండక్టర్ పరిశ్రమపై ముందడుగు

**పెట్టుబడులు పెట్టడడానికి ఆసక్తి కనబర్చిన ఎంఎస్ఐఎ ప్రతినిధులు**




## ఉగాదికి గద్దర్ అవార్డులు

**సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా అభివృద్ధి చేస్తాం మానవతా విలువలతో కూడిన చిత్రాలు, సాంస్కృతిక, విద్య సామాజిక, ఔచిత్యం గల చిత్రాలను ప్రోత్సహిస్తాం అవార్డుల ప్రదానోత్సవానికి ఏర్పాట్లు చేయండి గద్దర్ సినీ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్:జనవరి18(జర్నలిస్ట్ వార్త):
ఈ ఏడాది ఉగా ది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డుల ను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో అవార్డుల కమిటీతో జ రిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి ఈ వి షయాన్ని వెల్లడించారు. సినిమా నిర్మాణరంగం లోహైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మా రుస్తామని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. మా నవతా విలువలతో కూడిన చిత్రాలు, సాంస్కృతిక, విద్య, సామాజిక ఔచిత్యం కలిగిన సినిమాలను ప్రోత్సహిస్తామని భట్టి చెప్పారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తె లిపారు.,మిగతాది 2లో...

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

**(మొదటి పేజీ తరువాయి)**

ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

## అధికారుల వేధింపులు తాళలేక..

# బ్యాంకులోనే రైతు ఆత్మహత్య

ఆదిలాబాద్ జనవరి18(జర్నలిస్ట్ వార్త):

బ్యాం క్ అధికారుల వేధింపులు, నిర్లక్ష్యంతో ఓ రైతు ప్రాణాన్ని బలితీసుకున్న విషాద సం ఘటన ఆదిలాబాద్ పట్టణంలో శనివారం కలకలం రేపింది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%బేల మండలం, రేణిగుడా గ్రామానికి చెందిన జాదవ్ దేవ్ రావు అనే రైతు పట్టణంలోని రిమ్స్ పక్కన ఉన్న ఐసిఐసి బ్యాంక్ నుంచి తమ భూమిని మా ర్టిగేజ్ చేయించి నాలుగేళ్ల క్రితం మూడున్నర లక్షల రుణాన్ని తీసుకున్నాడు. అప్పటినుంచి క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వస్తున్నాడు. అయితే ఇటీవల వాయిదా చెల్లించాల్సిన రూ.25 వేలను సకాలంలో చెల్లించలేకపోయాడు. దీంతో బ్యాంక్ అధికారులు గ్రామానికి వెళ్లి అతనిని తీవ్రంగా వేధించడంతో ఆవేదన చెంది, శనివారం బ్యాంకుకు వచ్చి,



మేనేజర్‌ను కలిసి బయటకు వెళ్ళిపోయాడు. తర్వాత కొద్దిసేపటికి పురుగుల మందు డబ్బాతో బ్యాంకుకు చేరుకొని, దానిని తాగి అక్కడే కూర్చున్నాడు.

ఈ విషయాన్ని గమనించిన సెక్యూరిటీగార్డు, బ్యాంకర్లు అతనిని ఆసుపత్రికి తరలించడంలో తాత్సారం చేయడంతో అక్కడే కుప్పకూలాడు. ఇదంతా అక్కడి సిసి కెమెరాలు రికార్డయింది. ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి సకాలంలో ఆస్పత్రికి తరలించడంలో చేసిన నిర్లక్ష్యం కారణంగా రైతు ప్రాణాలు కోల్పోయాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. నాలుగేళ్ల క్రితం భూమిని మార్టిగేజ్ చేయించి మూడున్నర లక్షల రుణాన్ని తీసుకున్నాడని, అప్పటినుంచి క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూనే ఉన్నాడని మృతుడి అన్న కుమారుడు జాదవ్ కృష్ణ సోదరుడు జాదవ్ హేమలల్లు తెలిపాడు. తమకు న్యాయం జరగాలని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ పాయల శంకర్ బ్యాంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ అన్నం పెట్టే రైతులు ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం సరైనది కాదని, ఇకనైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా బ్యాంక్ అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమపై ముందడుగు

## పెట్టుబడులు పెట్టడడానికి ఆసక్తి కనబర్చిన ఎఎస్ఐఎ ప్రతినిధులు

**వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సిఎం బృందం భేటీ**

హైదరాబాద్: జనవరి18(జర్నలిస్ట్ వార్త):

సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్ర ప్రభు త్వం మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన ఆహ్వానానికి ఎఎస్ఐఎ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులపై వారు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివరలో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి బృందానికి హామీనిచ్చింది. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్‌లో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది.

మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీ కండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాల గురించి మంత్రి శ్రీధర్‌బాబు తెలియచేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని ఆయన అన్నారు. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో భేటీ అయ్యింది. తెలంగాణతో వివిధ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణలకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారు వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతల గురించి తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు ఆయన అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని ఆయన నిర్ణయించారు.

# ఉగాదికి గద్దర్ అవార్డులు

**(మొదటి పేజీ తరువాయి)**

జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే చిత్రాలు, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందచేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులను ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

**(మొదటి పేజీ తరువాయి)**

మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వృర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

**తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి**

హైదరాబాద్,జనవరి18(జర్నలిస్ట్ వార్త): రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్- మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి.

బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.

# రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు

## మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి 18 ( జర్నలిస్ట్ జర్నీ న్యూస్ ):** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.ం

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి**

హైదరాబాద్,జనవరి18(జర్నలిస్ట్ వార్త): ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డర్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# ఇది ప్రభుత్వం చేసిన హత్య

**(మొదటి పేజీ తరువాయి)**

అ ప్పులు తీరక అన్నదాతలు బలవన్మరణాలకు పా ల్పడుతున్నా కాంగ్రెస్ సర్కారులో ఏమాత్రం చల నం లేదన్నారు.అధికారంలోకి రాగానే రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి మాట తప్పడం, రైతు భరోసా ఎత్తకొట్టడం వల్లే దేవరావు బలయ్యారని, ఇది ఆత్మహత్య కానే కాదు.. ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యగానే తెలంగాణ రైతాంగం భావిస్తుందని పేర్కొన్నారు. దేవరావు మరణానికి కారణమైన ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. రైతు కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు సాగులో, పంట దిగుబడిలో నెంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉండటం కాంగ్రెస్ సర్కారు చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్షలు



సత్తుపల్లి/జనవరి18(జర్నలిస్ట్ వార్త): జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు శనివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు హాజరఐనా విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో ప్రశాంతం గా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అధికారులు తెలియ చేసారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు . పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందుగానే చేరుకున్నారు , 11 గంటల తర్వాత లోనికి అనుమతించలేదు ఎక్కడ ఇబ్బందులకు తావు లెక్కుండా ప్రశాంతం గా పరీక్ష నిర్వహించరు అని అధికారులు పేర్కొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మితో పాటు సంబంధిత శాఖ అధికారి, డిఈఓ, ఎంఈఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి అయ్యి ఎంబిలతో పాటు పూర్తయిన పనులకు ముందు, తర్వాత ఫోటోలు తీసి, జియో టాకింగ్ చేసి, ఫోటోతో పాటు ఎంబిలు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం మంజూరైన పనులు 1208 అన్నారు. అందులో 199 పనులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. మిగతా పనులు పూర్తి అయ్యాయి. పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తిచేసి, ఎంబీలతో పాటు పనులకు ముందు, తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసిన ఫోటోలతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిఇఓ జగదీశ్వర్, ఇఇపిఆర్ ఇజ్జగిరి, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్లానింగ్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్, సంబంధిత మండలాల ఎంఈఓలు, ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా గోదాములను కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ వివరాలు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహశీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక వృద్ధ దంపతులు ఆత్మహత్య



సత్తుపల్లి/జనవరి18(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు రావి చెరువులో దూకి వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుగ్గపాడు గ్రామానికి చెందిన, పంతంగి కృష్ణారావు,(60) సీత (55) దంపతులు పిల్లలందరికీ వివాహం చేశారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణారావు కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి, దీంతో మనస్థాపానికి గురైన వృద్ధ దంపతులు చెరువులో శవమై కనిపించారు. శనివారం తెల్లవారు జామున పొలానికి వెళ్తున్న రైతులు గ్రామా శివారు లోని రావి చెరువులో రెండు మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్థానికులు సహాయంతో బయటకు తీశారు. అనంతరం ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# మైనింగ్ లీజు కేటాయింపుల ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతం






నలగొండ /జనవరి18(జర్నలిస్టు వార్త): నల్గొండ జిల్లా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో గల పెన్నా సిమెంట్ యొక్క అదనపు మైనింగ్ విస్తరణ పై నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ శనివారం కార్యక్రమంలో నల్గొండ జిల్లా అదనప కలెక్టర్ శ్రీనివాస్,ఉమ్మడి నల్లగొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రభుత్వ ఉన్నతాధికారులు,మిర్యాలగూడ పట్టణ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి తో పాటుగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు,స్థానిక ఎమ్మెల్యే ,ప్రజా ప్రతినిధులుహాజరై నారు .ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మైనింగ్ విస్తరణపై తమ మద్దతు ఉండాలంటే స్థానిక ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా తెలియచేశారు. పరిసర గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ అనేక పర్యాయాలు వాయిదా పడుతూ చివరకు స్థానిక ప్రజల నిరసన కార్యక్రమాల నడుమున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగింది. పర్యావరణ వేత్తలు ఈ అంశంపై మాట్లాడుతూ అనేక రకాలైన వాయు,నీటి,శబ్ద తదితర కాలుష్య కారకాల నడుమున ఇలాంటి ప్రమాదకర పరిశ్రమల వల్ల భవిష్యత్తులో అనేక ప్రజా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలియజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కొరకు ముఖ్యంగా వాయు కాలుష్య నియంత్రణకై అనేక వృక్షాలను పరిరక్షించి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకై పరిశ్రమ యొక్క యాజమాన్యం తగు కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో పాటుగా పరిసర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలి

**- వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి**

వరంగల్ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి శనివారం వరంగల్ జిల్లా కొత్తపేట గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా గతంలో పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్కరికి రైతు భరోసా వర్తింపజేశారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులు పండించే పంట పొలాలకు మాత్రమే రైతు భరోసా వర్తించేలా నిబంధనలు రూపొందించడమైనదని, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని సర్వేటీం సభ్యులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ఆర్ఐలు, సర్వేయర్ తదితరులు ఉన్నారు.



**దుగ్గొండి మండలం పొన్నకల్ గ్రామంలో తనిఖీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల తనిఖీ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సర్వే చేస్తున్న టీంలను ఉద్దేశించి మాట్లాడుతూ నిబంధనల మేరకు తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా తనిఖీలు పూర్తి చేయాలని, పారదర్శకంగా, సమర్థవంతంగా సర్వే పూర్తి చేయాలని టీం సభ్యులను ఆదేశించారు. ఈ తనిఖీలో దుగ్గొండి తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి, సంబంధిత పథకాల టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్ టీ ఆర్ 29వ వర్ధంతి



ఖమ్మం బ్యూరో /జనవరి18(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా కోర్టు దగ్గరలోని మైసమ్మ గుడి వద్ద శనివారం ఘనంగా ఎన్ టీ ఆర్ 29వ వర్ధంతి వేడుకలు చేశారు. ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు , సండ్ర వెంకట వీరయ్య , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,నగర మేయర్ పునుకొల్లు నీరజన్ , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథమ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ ,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు , టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ,

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ , తాళ్లూరి జీవన్ కుమార్ , కార్యక్రమానికి ఖమ్మం జిల్లా లోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎన్టీఆర్ కు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ

తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి భారతదేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఒక లెజెండ్ ఎన్టీఆర్ అని వివిధ రాజకీయ పార్టీల నేతలు పేర్కొన్నారు. భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే తెలుగుజాతికి ఒక గుర్తింపు తీసుకువచ్చిన

ఎన్ టీ ఆర్ సినిమా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారని, పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బలహీనవర్గాలకు చెందిన అనేకమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉన్నత స్థాయిలో నిలిపారని మహిళలకు ఆస్తి హక్కులో వాటా కల్పించారని ,ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగు జాతి ఉన్నంత కాలం వారి హృదయాల్లో పదిలంగా ఉంటారని తెలిపారు. అటువంటి లెజెండ్ కు భారతరత్న ప్రకటించాలని ఎన్టీఆర్ అభిమానులందరూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , ఖమ్మం నగర కార్పొరేటర్లు కర్ణాటి కృష్ణ , చిరుమామిళ్ల లక్ష్మీ ,సరిపుడి రమాదేవి గారు, కొత్తపల్లి నీరజ , నాగండ్ల కోటి , తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం కు సంబంధించిన నాయకులు కొండబాల కరుణాకర్ , విక్రమ్ , తిరుపతి రావు , నల్లమల వెంకటేశ్వరరావు తోటకూర శివయ్య ,మందడుపు సుధాకర్ , పులిపాటి ప్రసాద్ , మందటి నరేష్ చౌదరి , మల్లెంపాటి అప్పారావు , ఫోట్ల శ్రీకాంత్ , మొరంపూడి ప్రసాద్ , నాగార్జున శ్రీను , పాలడుగు కృష్ణ ప్రసాద్ , జట్ల శ్రీనివాసరావు , చిరుమామిళ్ల నాగేశ్వరరావు , సరిపూడి సతీష్ , పైడిపల్లి సత్యనారాయణ , వల్లభనేని రామారావు , వక్కవంతుల వంశీ , వడ్డెం విజయ్ గ,చుంచు గోపి , వైకుంఠం శ్రీనివాసరావు , యనమద్ది రాధాకృష్ణ , గొల్లపూడి హరికృష్ణ , చేతుల నాగేశ్వరరావు , కట్టా కృష్ణార్జున , వనమా విశ్వేశ్వరరావు , పాపినేని రమేష్ , కర్నాటి వీరభద్రం , ఉప్పర్ల వెంకటేశ్వరరావు , దుద్దుకూరి సత్యనారాయణ , చీకటి రాంబాబు , రాజేశ్వరి , స్వాతి , మేకల సత్యవతి , చావా రామారావు , నల్లమల శీను , ,చావా అజయ్ , ఇంకా అనేకమంది ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన వనమా వాసు కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం



కల్లూరు/జనవరి18(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.కల్లూరు గ్రామపంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరి వెంకటేశ్వరరావు, షేక్ మున్నీ, వాడపల్లి రాజేశ్వరి సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సోమవారం (20- 01- 2025) న గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచబోతున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా లాంటి పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు.
కులగణన ప్రాతిపదికన ప్రభుత్వం నుండి కల్లూరు గ్రామపంచాయతీ పరిధికి వచ్చిన రేషన్ కార్డు ల జాబితా ప్రకారమే 354 రేషన్ కార్డులను ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్నామని , ఇది మొదటి జాబితాగా అందరూ అర్థం చేసుకోవాలని, కులగణన జాబితాలో పేర్లు రానివారు అధైర్యపడవద్దని, ప్రజా పాలన దరఖాస్తులలో నమోదు చేసుకున్న వారికీ రెండో దశలో రేషన్ కార్డులు వస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలలో నమోదు చేసుకున్న కొత్త రేషన్ కార్డు దారుల జాబితా ఇంకా విడుదల కాలేదని తెలిపారు.కేవలం కులగణన సర్వే ప్రకారం రేషన్ కార్డుల జాబితా విడుదలైన సందర్భంగా సర్వే కొనసాగిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ రైతు భరోసా వ్యవసాయ కూలీలకు భూమిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం 12,000 రూపాయల సహాయం ఇస్తుందని ఆ జాబితా నేడు లేదా రేపు రావచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 3754 మంది లబ్ధిదారులు ఉన్నారని సోమవారం జరగబోయే గ్రామ సభలో లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నందిశెట్టి నాగేశ్వరరావు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరి వెంకటేశ్వరరావు , షేక్ మున్నీ, వాడపల్లి రాజేశ్వరి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి/జనవరి18(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పసునూరి సమ్మయ్య మామ వంగ రాజయ్య శనివారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ పూలమాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బేట లక్ష్మియాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, బైరు యాకన్న, కోలా నాగరాజు, చేన్నంగి, బాధ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన చిట్టచివరి వ్యక్తికి పథకాలు అందేవరకు కార్యచరణ కొనసాగుతూనే ఉంటుంది

**ప్రజలకు పథకాలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం - వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర మంత్రులు**




వరంగల్ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు,
సీఎస్ శాంతి కుమారి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎస్సి డిఓ కిష్టయ్య, డిఎఓ అనురాధ, బల్దియా అదనపు కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యచరణ కొనసాగుతూనే వుంటుందని అన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లురాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లురాని వారుంటే ఈ నెల 21వ, తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులుఅందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. రైతు భరోసా పథకానికి వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించడానికి నియమించిన విచారణ టీములు వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, తహశీల్దార్లు సమన్వయంతో పని చేసి నివేదిక ఇవ్వాలని కోరారు.వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహశీల్దార్ల వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా లభిస్తుందని తెలిపారు.



**ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుంది**

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వివరాలను గ్రామసభలు నిర్వహించి, గ్రామ సభలో చర్చిస్తామని, దరఖాస్తు చేసుకోని వారికి కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.
పేదవాని సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. ప్రతి జిల్లా నుండి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి మంత్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహించడంలో నీడ కొరకు టెంట్, మంచి నీరు, కుర్చీలు తప్పక ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో తప్పకుండా గ్రామ సభ నిర్వహించి, ప్రతిరోజు మంత్రులకు, పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్లు అతిగా కష్టపడుతున్నారని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని సీఎస్ పేర్కొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- నెహ్రూ యువకేంద్ర డైరెక్టర్ మచ్చ రాజు.**



రాయపర్తి/జనవరి18(జర్నలిస్ట్ వార్త): క్రీడలతోనే మానసిక ఉల్లాస లభిస్తుందని నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ మచ్చ రాజు అన్నారు. శనివారం మండలంలోని తిర్మాలయపల్లి గ్రామంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడలు కబడ్డీ,వాలీ బాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువత సమాజంలో జరిగే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ద్యాస పెట్టి పుట్టిన ఊరికి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుమారస్వామి,నెహ్రూ యువకేంద్రం వాలెంటర్ నవీన్,యాదగిరి,సాయి తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ చెకప్ ను సద్వినియోగం చేసుకోవాలి



నల్గొండ/జనవరి18(జర్నలిస్టు వార్త): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హెల్త్ చెకప్ ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శైలజ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిప్యూటీ డిఎం హెచ్ ఓ నేతృత్వంలో ఆర్ బి ఎస్ కే టీం ఏ రవి, శైలజ, వైద్యులతో వైద్య బృందం ఛేఅన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శైలజ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు మంచి పౌష్టికాహారం పాలు గుడ్లు మాంసం పండ్లు లాంటి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని వారి యొక్క ఎదుగుదలకు ఎంతో అవసరమని తల్లిదండ్రులను కోరారు,పౌష్టికాహారంపై విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు, శ్రీనివాసరాజు,శ్రీనివాస్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# పంటను పర్శిలించిన వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్



తల్లాడ/జనవరి18(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని రైతుభరోస సర్వే ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్శనివారం పంటను పర్శిలించారు. రైతుభరోసకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి చెప్పడం జరిగింది పట్టా భూమి ఉండి సాగుకు యోగ్యం కానీ భూములను (రాళ్ళు, రప్పలు గుట్టలు ,రియల్ ఎస్టేట్)గుర్తించడానికి వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేసి తెలగించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు గిర్ధావర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నాం

**- అసత్య ప్రచారాలు నమ్మొద్దు**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




వరంగల్ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త):అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తులు స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.
నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్ కు 6000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుందని అన్నారు. వ్యవసాయ యోగమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్ కు 6000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందన్నారు.

# సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హనుమకొండ బ్యూరో/జనవరి18(జర్నలిస్ట్ వార్త):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో హనుమకొండ హంటర్ రోడ్డు న్యూశాయంపేటలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలిస్తూ, ఇంటింటి సర్వే సాగుతుండగా సర్వే తీరును గురించి అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివరాల సేకరణలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మ గౌరవం ఎన్టీఆర్

**టీ జీ ఐ డి సి చైర్మన్ మువ్వా**



సత్తుపల్లిపట్టణం/జనవరి18(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని బి యస్ యన్ యల్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ
ఎన్ టీ ఆర్ కారణ జన్ముడు, పేదల పాలిట పెన్నిధి గొప్ప నటుడు గొప్ప రాజకీయ దూరందురుడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పనులు : సిపిఎం




తల్లాడ/జనవరి18(జర్నలిస్ట్ వార్త): తల్లాడ స్థానిక మండల కేంద్రంలో తల్లాడ నుండి కొత్తగూడెం రోడ్డు ఇటీవల కాలంలో గుంతలు ఏర్పడితే మరమ్మత్తులు చేశారు. అట్టి రోడ్డు నిర్మాణ పనులను సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రామలింగేశ్వర రావు పరిశీలించి వారు మాట్లాడుతూ ఈ పరిశీలనలో అనేక వాస్తవ విషయాలు వెలడైనాయన్నారు. తారు వేసిన తర్వాత రోడ్డుకు సైడు గ్రావెల్ తోలాల్సి ఉండగా గ్రావెల్ తోలకొండ అస్తవ్యస్తంగా రోడ్డుకు దగ్గరలో గుంతలు పెట్టి జెసిపి సహాయంతో సైడ్ నల్లమట్టిని నింపుతున్నారు. ఇట్లా నింపటం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ఈ పనులన్నీ అధికారుల కనుసర్లలోనే జరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా నాయకులు మాట్లాడిన సరైన సమాధానం రాలేదు వెంటనే ఉన్నతాధికారులు రోడ్డు పరిశీలన చేసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకుని రోడ్డు పనులు పునర్నిర్మాంచాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రామలింగేశ్వర రావు అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో పరిశీలనలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు ముచ్చింతల చెన్నయ్య పాకాలపాటి శ్రీనివాసరావు సత్తనపల్లి వీర రాఘవులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను సమగ్రవంతంగా నిర్వహించాలి

### - ఎలాంటి అవకతవతలు లేకుండా చూడాలి

### - వర్ధన్నపేట తహాశీల్దార్ విజయసాగర్



వర్ధన్నపేట/జనవరి18(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో చేపట్టిన సర్వేను శనివారం వర్ధన్నపేట తహాశీల్దార్ విజయ్ సాగర్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులపై చేపట్టిన సర్వే టీం సభ్యుల సర్వే పరిశీలించి, ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న కార్యచరణ సమగ్రవంతంగా నిర్వహించాలని తహాశీల్దార్ వారిని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అనేవి అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని తెలిపారు. ఎవరు ఎలాంటి గౌరవ పడాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఎలాంటి అపోహలు నమ్మకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి

## ఘనంగా నివాళులు

## అర్పించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్/జనవరి18(జర్నలిస్ట్ వార్త): విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని



నలుదిశలా చాటిన మహనీయులు, సినీ పరిశ్రమలో ఖ్యాతిని గాంచిన సీనియర్ నటీ నటులు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీ రామారావు రాజకీయాల్లోకి వచ్చి, అధికారం రాగానే పెదలకోసం 2 రూపాయలకే కిలో బియ్యం ప్రకటించి అమలుపరిచిన ప్రజా నాయకుడని కొనియాడారు. రైతులకు రకాల తొలగింపు, పెన్షన్ విధానం ప్రవేశ పెట్టడం, మహిళలకు డ్వాక్రా సంఘాల ఏర్పాటు, మండలాలు, సర్పంచ్ రిజర్వేషన్ వ్యవస్థ ఏర్పాటు, ఇలా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ఆచరణలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అనంతరం గతంలో టిడిపి పార్టీ నేతగా వ్యవహరించిన క్రమంలో కలిసి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వారిని కలిసి గత తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లో ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు

### -నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన నాయకుడు అన్న ఎన్టీఆర్

తల్లాడ జర్నలిస్ట్ వార్త/18/
తల్లాడ పట్టణం లో కల్లూరు రోడ్ లో గల తెలుగు దేశం పార్టీ దిమ్మె వద్ద యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు అన్న నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆ మహనీయునికి తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి మండల నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మూడు అక్షరాల పేరు కాదు, ప్రభంజనం, తెలుగు వారి ఆత్మ గౌరవం ఎన్టీఆర్, ప్రజల గుండెల్లో ఆయన స్థానం దేవుడు, నటుడుగా అయినా నాయకుడిగా అయినా ఎన్టీఆర్ రే నెంబర్ వన్, తెలుగోడి పవర్ ఢిల్లీకి చూపించింది ఎన్టీఆర్



మాత్రమేనన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది ఎన్టీఆర్, మహిళలకు ఆస్థి లో సమాన హక్కు,పక్క ఇల్లు,జనతా వస్త్రాలు,మధ్యాహ్న భోజన పథకం, 2 రూ,, లకే కిలో బియ్యం, దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసినది ఎన్టీఆర్ ఆయన ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మంది పైగా సభ్యత్వలతో అతి పెద్ద కుటుంబగా అయింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటయ్య, యల్లంకి. వెంకటేశ్వర్లు, కొమ్మినేని. సత్యనారాయణ, సరికొండ. శ్రీనివాసరాజు,గుండ్ల. నాగయ్య, మొక్క. క్రిష్ణర్జున్,ఏన్. సురేష్ బాబు (టెంట్ హౌస్ ),బొడ్డు. రామలక్ష్మణ్, రావూరి. రవిప్రసాద్, వడ్డే.నాగేశ్వరావు ,నారపోగు. ప్రసాద్, కొల్లిపొగు. శ్రీనివాసరావు,యూత్ నాయకులు శీలం.రామ నర్సింహా రెడ్డి,పగడాల. నాగార్జున రెడ్డి,కొమ్మూరి. అప్పారావు, యల్లంకి. పుల్లారావు, కాటమనేని. సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### - ఉత్సవాలను సందర్శించిన వరంగల్ సిపి






పర్వతగిరి/జనవరి18(జర్నలిస్ట్ వార్త):
పర్వతగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మికతనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావలి దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలను సందర్శించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలం అన్నారం దర్గా ఉర్సు ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పర్వతగిరి మండలంతో పాటు అనేక ప్రాంతాల నుంచి ప్రజలు ఉత్సవాలను వీక్షించడానికి వస్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నారు. దర్గా ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్వహించిన విధులకు సిపి అభినందించారు. వారి వెంట మామునూర్ ఏసీబీ తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, దర్గా ముజావర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం?

### మరింత సరళతరంగా ఉండేలా చర్యలు పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ

### కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

న్యూఢిల్లీ,జనవరి18(జర్నలిస్ట్ వార్త):
):కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్స్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త



ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

## 108లో సీపీఆర్ చేసి శిశువు ప్రాణాలను కాపాడిన సిబ్బంది

మెదక్,జనవరి18(జర్నలిస్ట్ వార్త): ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

